www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 20 సంచిక (Issue) : 232 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె.ఉ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda and Bengaluru



39 Years of Excellence
తెలుగు రాష్ట్రాలు గర్వించేలా... తెలుగు విద్యార్థి గర్వపడేలా...
Infinity Learn
IIT JEE ADVANCED ఫలితాల్లో శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థుల విశ్వరూపం
(మాదాపూర్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లు)
ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS
ఆలిండియా 1 RANK BIBASWAN BISWAS* H.T. NO: 245058146 (SC)
ఆలిండియా 3 RANK SALLURI VIVEK H.T. NO: 249133127 (SC)
ఆలిండియా 4 RANK VASANTA SRIRAJ H.T. NO: 246162238 (ST)
ఆలిండియా 5 RANK HIMANSHU THALOR* H.T. NO: 242050438 (OBC)
ఆలిండియా 6 RANK RAJDEEP MISHRA* H.T. NO: 241019176
ఆలిండియా 8 RANK P V S D SAI MOHITH H.T. NO: 246008172 (EWS)
ఆలిండియా 9 RANK M E VENKATA PARTHIV H.T. NO: 246162250 (EWS)
ఆలిండియా 10 RANK A S S D B SIDHVIK SUHAS H.T. NO: 246119101
ఆలిండియా ఓపెన్ కేటగిరిలో శ్రీచైతన్య సాధించిన టాప్ 1000లోపు 203 ర్యాంకులు
106 112 120 122 123 124 125 135 142 145 149
150 152 154 156 160 164 165 167 169 172 175
178 180 181 183 185 192 204 206 207 210 213
214 215 219 223 224 227 228 233 235 238 242
244 248 249 252 253 259 260 264 274 275 283
297 299 304 308 311 318 326 333 334 339 353
355 369 379 384 393 395 399 401 402 405 406
410 420 421 431 435 436 440 454 465 467 470
481 484 494 495 508 509 519 522 525 544 551
556 573 579 591 599 600 604 617 620 645 647
658 662 670 671 685 690 693 694 696 704 708
712 713 714 716 720 724 725 729 740 764 767
772 779 780 784 787 792 795 802 803 804 807
808 809 813 836 838 839 844 845 846 852 873
874 879 880 891 898 899 909 926 928 929 935
944 945 973 976 997 998 999 1000
RANK
Congratulations
IIT-JEE MAIN & ADVANCED
LONGTERM 2025
క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం
ADMISSIONS OPEN
HYDERABAD
BOYS RESIDENTIAL - 91000 65899 / 91774 22235 87126 00768 / 87126 00769
GIRLS RESIDENTIAL - 91770 46533 / 91000 91871 89779 05063 / 89779 05064
DAY SCHOLARS - 99486 76603 / 98661 08338
ALL INDIA / STATE RANKS | JEE MAIN-2024 | JEE ADV-2024 | AP EAPCET | TS EAPCET
<=2500 | 100% | 100% | 80% | 80%
<=5000 | 100% | 100% | 60% | 60%
<=10000 | 75% | 75% | 30% | 30%
<=20000 | 50% | 50% | 20% | 20%
SC/ST/PW BEST RANKERS | 60% | 60%
*Best of one is taken into Consideration
Scan QR code for WEBSITE
ADMISSIONS OPEN
Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
COACHING CENTRES
www.srichaitanyaknowledgehub.com
KUKATPALLY : 91774 44352
AMEERPET : 95151 11054
KONDAPUR : 95151 11428
VISAKHAPATNAM : 91774 44307
DILSUKHNAGAR : 91774 44326
HIMAYATNAGAR : 91774 44341
TRIMULGHERRY : 91774 44837
*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS





పల్లె ప్రగతిపై.. ఆరా!

- జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు
- పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, సెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీల ఏర్పాటు
- ప్రభుత్వ ఆదేశాలతో క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలనలు
- గ్రామ పంచాయతీల్లో పర్యటిస్తూ.. వివరాల సేకరణ
- జిల్లావ్యాప్తంగా బయటపడనున్న అభివృద్ధి పనుల స్థితిగతులు

భైంసా, జూన్ 9: గత ప్రభుత్వ హయాంలో పల్లె ప్రగతి పేరుతో ఉపాధి హామీ పథకం కింద అనేక పనులు చేపట్టారు. ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయనే విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో మండల పంచాయతీ అధికారులు కార్యదర్శులతో కలిసి పనులను పరిశీలించి నివేదికలను రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, క్రీడా ప్రాంగణాలు, సెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీలను ప్రాధాన్యతా అంశాలుగా గుర్తించి ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేసుకొని జిల్లాలోని అన్ని పంచాయతీల్లో ఏర్పాటు చేశారు. లక్షలాది రూపాయలతో చేపట్టిన పనులు ప్రస్తుతం ఏ విధంగా ఉన్నాయో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కోరడంతో పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలో నిమగ్నమయ్యారు.


కుభీర్ మండలం మాలేగాం గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్‌ను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో మహ్మద్ మోజం హుస్సేన్

పల్లెల్లో గాడి తప్పిన నిర్వహణ

పల్లెల్లో పచ్చదనం పెంచడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. గతించిన వారికి అంత్యక్రియలు చేసే సమయంలో ఇబ్బందులు తీర్చడానికి వైకుంఠధామాలు నిర్మించారు. తడి పొడి చెత్తను విడివిడిగా వేరు చేసి సేంద్రియ ఎరువుల తయారీకి సెగ్రిగేషన్ షెడ్లు నిర్మించారు. గ్రామీణా యువతీ, యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. అయితే ఇందులో చాలా ప్రకృతి వనాలు నిర్వహణ లేక చిట్టడవులను తలపించేలా మారాయి. చెరువులు, వాగుల సమీపంలో ఏర్పాటు చేసిన వనాలు అస్తవ్యస్తంగా మారాయి. అనేక వైకుంఠధామాల్లో విద్యుత్తు, నీటి వసతి లేక నిరుపయోగంగా ఉన్నాయి. చాలా చోట్ల ఆటలకు ఏమాత్రం అనువుగా లేని స్థలాల్లో ఆర్భాటంగా క్రీడా ప్రాంగణాలు నిర్మించడంతో అవి వినియోగంలో లేవు. సేంద్రియ ఎరువులను తయారు చేయాలనే సంకల్పంతో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు నిరుపయోగంగా మారగా.. ఇటీవల ఉన్నతాధికారుల ఆదేశాలతో అక్కడక్కడ ఎరువుల తయారీ ప్రక్రియను చేపట్టారు.

అధికారుల పరిశీలన ఇలా..

జిల్లాలో చేపట్టిన పల్లె ప్రగతి పనులపై ప్రభుత్వం ఆరా తీయడంతో అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటనలు మొదలు పెట్టారు. పంచాయతీ కార్యదర్శులతో కలిసి గ్రామాలకు వెళ్తూ.. వాటిని పరిశీలిస్తూ నివేదికలను తయారు చేస్తున్నారు. వైకుంఠదామాలకు నీరు, విద్యుత్తు, రహదారులు, మూత్రశాలల ఏర్పాటు వివరాలను సేకరిస్తున్నారు. ప్రకృతి వనంలో నాటిన మొక్కలు? అందులో ఎన్ని బతికున్నాయో నమోదు చేస్తున్నారు. తడి, పొడి చెత్తను కంపోస్టు షెడ్లకు తరలించ్చారా..? ఏ మేరకు సేంద్రియ ఎరువుల తయారు చేశారు? ఇప్పటి వరకు సమకూరిన ఆదాయం వంటి అంశాలను సేకరిస్తున్నారు. క్రీడా ప్రాంగణాల్లో వసతుల కల్పన, అమర్చిన పరికరాలు, నర్సరీల్లో నాటిన విత్తనాలు ఏ మేరకు మొలకెత్తాయో? పరిశీలిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలను పంచాయతీల వారీగా నివేదికలు తయారు చేస్తున్నారు.


భైంసా మండలంలోని కామోల్ గ్రామంలో వైకుంఠధామములో వివరాలను సేకరిస్తూ..

ఉన్నతాధికారులకు నివేదికలు

: మహ్మద్ మోజం హుస్సేన్, డీఎల్‌పీవో, భైంసా

పంచాయతీల్లో ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, సెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీల ప్రస్తుత స్థితిని తెలుసుకునేందుకు గ్రామాల్లో పర్యటిస్తున్నాం. క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి పంచాయతీల వారీగా వివరాలు నమోదు చేస్తున్నాం. వీటన్నింటి నివేదికలను తయారు చేసి ఉన్నతాధికారులకు సమర్పిస్తాం.


పరీక్షా కేంద్రాన్ని సందర్శిస్తున్న కలెక్టర్


అధికారులకు సూచనలిస్తూ..

ప్రశాంతంగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

- పరీక్షా కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
- జిల్లాలో మొత్తం 78.8 శాతం మంది అభ్యర్థుల హాజరు

నిర్మల్ కల్చరల్, జూన్ 9: జిల్లాకేంద్రంలో ఆదివారం టీజీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని విశిష్ఠ, విన్నర్ పాఠశాలలు, డిగ్రీ, పాలిటెక్నిక్ కేంద్రాలు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి సందర్శించారు. పరీక్ష నిర్వహణ తీరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయో మెట్రిక్ హాజరు, తనిఖీలతో పాటు సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించకుండా చూశామని తెలిపారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్ష కొనసాగిందని, కమిషన్ నిబంధనలు పాటించి పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో 78.8 శాతం అభ్యర్థులు హాజరయ్యారని మొత్తం 4,608 మందికి గాను 3,633 మంది అభ్యర్థు పరీక్ష రాశారని, 975 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. కేంద్రాల వద్ద గట్టి పోలీసు భద్రత 144 సెక్షన్ విధించామని, ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో రీజినల్ కోఆర్డినేటర్ పి. గంగారెడ్డి, తదితరులున్నారు.

'బీజీ-3 విత్తనాలు సరఫరా చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి'

ఇచ్చోడ, జూన్ 9: మారుమూల గిరిజన గ్రామంలో గుజారాత్ నుంచి బీజీ-3 విత్తనాలు సరఫరా చేసే చిరువ్యాపారులపై చర్యలు తీసుకోవాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రంలో రైతులతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ గ్రామాలల్లో బీజీ-3 విత్తనాలను రైతులు తీసుకుని నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. జిల్లా, మండల వ్యవసాయ అధికారులు ఇలాంటి వారిపై దృష్టిసారించి అమాయక రైతుల బారీన పడకుండా చూడాలన్నారు. ఇలాంటి విత్తనాలను సరఫరా చేస్తున్న వారిపైన వ్యవసాయశాఖ నిమ్మకు నిరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. గుజారాత్ నుంచి బీజీ-3 విత్తనాలు సరఫరా చేసేవారు కనిపించిన ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రమేష్, కర్తర్‌సింగ్, హన్మంత్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం



బాధ్యతలు స్వీకరించిన మహిళా ఎస్సై సుమలత

లక్ష్మణచాందకు తొలి మహిళా ఎస్సైగా సుమలత

లక్ష్మణచాంద,జూన్ 9:మండల తొలిమహిళా ఎస్సైగా సుమలత బాధ్యతలు స్వీకరించారు.1985లో మండల వ్యవస్థ ఏర్పడి 29 సంవత్సరాలు పూర్తయిన కాలంలో ఇప్పటి వరకు మహిళాఎస్సైలు ఎవరు కూడా లక్ష్మణచాందలో విధులు నిర్వహిచలేదు.కాబట్టి సుమలత లక్ష్మణచాంద తొలి మహిళాఎస్సైగా చరిత్ర పుటలలోకి ఎక్కనుంది. ఇదివరకు నిర్మల్ టౌన్‌లో పని చేసిన ఆమె బదిలీపై లక్ష్మణచాందకు వచ్చింది. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన సల్లా శ్రీకాంత్ బదిలీపై సారంగాపూర్ వెళ్లారు. నూతనంగా బాధ్య తలు స్వీకరించిన సుమలతను పలువురుఅభినందించారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

బోథ్, జూన్ 9: మండలంలోని పులిసింగ్‌నాయక్ తండాకు చెందిన రాథోడ్ భాస్కర్ (58) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎస్ఐ బి.రాము తెలిపారు. కుటుంబ పోషణ కోసం రెండు లక్షల రూపాయల అప్పు చేయడం జరిగిందని అప్పు ఎలా తీర్చాలో తెలియక ఉదయం పూట పురుగుల మందు తాగి మృతి చెందాడని భార్య ఇచ్చిన పిర్యాదుపేర్కొంది. కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

కారు ఢీకొని నీలుగాయి మృతి

దిలావర్‌పూర్, జూన్ 9 : సిర్గాపూర్ - న్యాలోలం గ్రామాల మధ్య 61వ జాతీయ రహదారిపై ఆది వారం తెల్లవారు జామునకారు ఢీకొని నీలుగాయి మృతి చెందింది. తెల్లవారు జామున నిర్మల్ వైపు నుంచి భైంసా వైపు వెళ్తున్న కియాకారు కాల్వక మాన్ వద్ద రోడ్డు దాటుతున్న నీలుగాయిని బలం గా ఢీకొంది. ఈ ప్రమాదంలో నీలుగాయి అక్కడి కక్కడే మృతి చెందగా కారు ముందు భాగం దెబ్బతింది. స్థా నికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వ గా పశువైద్యాధికారి నందకుమార్ పోస్టుమార్టం నిర్వహించారు.


మృతిచెందిన నీలుగాయి, ధ్వంసమైన కారు


పార్డి(కే)లో శోభాయాత్రగా తరలివెళ్తున్న గ్రామస్తులు


వెంకూర్‌లో ఆలయానికి వెళుతున్న గ్రామస్తులు


సారంగాపూర్‌లో గ్రామదేవతకు పూజలు చేస్తున్న గ్రామస్థులు

ఘనంగా గ్రామ దేవతలకు పూజలు

- డప్పులు, మేళతాళాల మధ్య ఊరేగింపు
- వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని..
- పలు గ్రామాల్లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

కుభీర్, జూన్ 9: మండల కేంద్రం కుభీర్‌తో పాటు పార్డి(కే), పల్సి, ఆయా గ్రామాల్లో ఆదివారం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు శోభయాత్రగా ప్రధాన వీధుల గుండా గ్రామదేవతల ఆలయాలకు చేరుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంట పొలాలు మంచి పండి అందరు సంతోషంగా ఉండాలని దేవతలను కోరుకున్నారు.

కుంటాల: వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం కుంటాల గజ్జలమ్మ ఆలయంతో పాటు వెంకూర్ భీమన్న ఆలయంలో, లింబా (కే)బీరప్పఆలయాల్లో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వర్షాలు కురువాలని బాగా పండాలని దేవతలను వేడుకున్నారు.

సారంగాపూర్: మండలంలోని చించోలి(బి)లో ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహించే గ్రామ దేవతల పూజలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో రైతులు గ్రామంలోని వీధుల్లో డప్పు మేళాల మధ్య ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు పూజలు చేసి గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవతలను వేడుకున్నారు. ఈ ఏడాది వర్షాలు కురిసి వేసినటువంటి పంటలకు అధిక దిగుబడులు రావాలని గ్రామ దేవతలకు మొక్కులను మొక్కారు.

అడెల్లి పోచమ్మ.. దీవించు తల్లి!!

మండలంలోనిఅడెల్లి పోచమ్మ దేవాలయంలో ఆదివారం భక్తులు పోచమ్మ తల్లి దీవించు తల్లి అంటూ మొక్కులను మొక్కారు. ఈఆలయానికి ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల నుండే కాకుండా మహా రాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి మొక్కులను మొక్కి పెరుగన్నంను నైవేద్యంగా సమర్పించారు.ఆలయానికి మొక్కులను తీర్చుకోవ డానికి వచ్చినభక్తులు ఎలాంటి ఇబ్బందులనుఎదుర్కోకుండా ఉండడానికి ఆలయ ఇన్‌చార్జి ఈవో రంగు రవికిషన్ గౌడ్ అన్ని ఏర్పాట్లు చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న వద్నం నాగేశ్వర్



నిర్మల్‌లో మాట్లాడుతున్న ఉద్యమకారులు

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఉద్యమకారుల ఫోరం గౌరవాధ్యక్షుడు వద్నం నాగేశ్వర్

కుభీర్, జూన్ 9: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల ఫోరం గౌరవ అధ్యక్షులు వద్నం నాగేశ్వర్ అన్నారు. మండల కేంద్రం కుభీర్‌లో ఆదివారం ఉద్యమకారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యమకారులకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయమాలని డిమాండ్ చేశారు. నిజమైన ఉద్యమ కారులను గుర్తించేందుకు ఉద్యమకమిటీ ఏర్పాటు చేసి, 250 గజాల ఇంటిస్థలం, గుర్తింపు కార్డులు, పెన్షన్, ఉచిత ఆరోగ్యకార్డులు, బస్‌పాసులు అందజేయాల న్నారు. అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు పుప్పాలపీరాజీ,గంధంపోశెట్టి,గోరేకర్‌కాశీనాథ్, గోనెకళ్యాణ్, సూది రాజన్నలున్నారు.

- ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

నిర్మల్ కల్చరల్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు కొట్టే శేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 250 గజాల ఇంటి స్థలం కేటాయిం చడంతో పాటు నిర్మాణానికి 5 లక్షల రూపాయలను మంజూరు చేయాలన్నారు. ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగం కల్పించాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఎం. శంకర్, వై. సాయన్న, గంగన్న, వై. వెంకట రమణ, చోటా కలీమ్, కే. శివాజి, డి. చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రిషన్ మృతి

మావల,జూన్ 9: విద్యుత్ షాక్ తగిలి స్తంభంపైననే మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసు కుంది. రూరల్ ఎస్సై సయ్యద్ ముజాహిద్ తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడ గ్రామపంచాయతీ రాములగూడకు చెందిన దడంజే మోతీరాం(35) ప్రైవేట్ ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తుంటాడు. గ్రామంలో విద్యుత్ సమస్య ఎవరిది ఉన్న ఆయననే పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనాన్ని గడుపుతున్నాడు. కాగా గ్రామ పంచాయతీ మోటార్‌కు విద్యుత్ సరఫరా అందడం లేదని విద్యుత్ స్తంభం ఎక్కాడు. ఈ క్రమంలో వైర్లను సరి చేయుటలో నిమగ్నం అయిన మోతీరాం మిగతా వైర్లు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అక్కడికక్కడే స్తంభంపైననే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


విద్యుత్ స్తంభంపైననే మృతి చెందిన ఎలక్ట్రిషియన్

అంబరాన్నంటిన ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారోత్సవ సంబురాలు

భైంసా, జూన్ 9: భారత ప్రధానిగా నరేంద్ర మోదీ మూడో పర్యాయం ప్రమాణ స్వీకారం చేయడాన్ని పురస్కరించుకొని భైంసాలో బీజేపీ శ్రేణులు చేపట్టిన సంబరాలు అంబరాన్నంటాయి. ఆదివారం రాత్రి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార ప్రక్రియ పూర్తవ్వగానే బీజేపీ శ్రేణులు సంబరాలకు శ్రీకారం చుట్టాయి. బీజేపీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్, రాష్ట్ర ప్రతినిధులు బాజీరావ్ పాటిల్, జిల్లా ప్రతినిధులు రావుల పోశెట్టి,నిజాం వేణుగోపాల్, గోపాల్ సూత్రావే, గాలి రాజు, నవనీత్ పాటిల్ , మున్సిపల్ కౌన్సిలర్ గౌతం పింగ్లేలతో పాటు మరికొంత ప్రతినిధుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు స్థానిక బస్టాండ్ ఎదుట సంబరాలు నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధాని మోదీ,బీజేపీ పార్టీకి అనుకూలంగా పెద్దపెట్టున నినాదాలు చేపట్టారు. నృత్యాలు చేస్తూ హంగామా చేసారు. టపాసుల కాల్చి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలు తినిపించుకున్నారు.




భైంసాలో సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ ప్రతినిధులు, మిఠాయిలు తినిపించుకుంటున్న నాయకులు

ఢిల్లీలో కేంద్రమంత్రులకు ఘన సన్మానం

భైంసా, జూన్ 9 : కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ ఘన సన్మానం చేశారు. ఆదివారం న్యూ ఢిల్లీలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పాటిల్ తెలంగాణ ప్రాంతం నుంచి కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వీరిద్దరికి పూలమాల,శాలువాతో సత్కరించి బాసర అమ్మవారి చిత్ర పటాన్ని బహూకరించారు. ఇందులో బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ ప్రతినిధి మనోహర్ రెడ్డిలు ఉన్నారు.

● హర్యాన గవర్నర్ దత్తాత్రేయ, అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మలతో ప్రత్యేక భేటీ

ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన నేపథ్యంలో న్యూఢిల్లీలో పలువురు ప్రముఖులతో బేటి అయ్యారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మలతో మర్యాద పూర్వక బేటి అయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ బండారు దత్రాత్రేయ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా తాజా పరిస్థితులు,బాసర అమ్మవారి క్షేత్ర వివరాల గూర్చి ఎమ్మెల్యే రామరావ్ పాటిల్‌తో చర్చించినట్లుగా తెలిసింది. ఇదే క్రమంలో అస్సాం సీఎం హిమంత్ బిశ్వశర్మ ఇక్కడి ప్రాంత రాజకీయ తాజా పరిస్థితులపై మాట్లాడినట్లుగా సమాచారం. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, అస్సాం సీఎం లకు ఆత్మీయ సన్మానం చేపట్టి జ్ఞాపికలు బహూకరించారు.



మంత్రులను సన్మానించిన ముథోల్ ఎమ్మెల్యే

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

ఇంద్రవెల్లి, జూన్ 9: పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని సట్వాజీగూడ గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిర్పూర్ (యు) మండలంలోని మామిడి పల్లి గ్రామానికి చెందిన నాగార్గోజే నాగనాథ్ (35) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.నాగ్‌నాథ్‌కుస ట్వాజీ గూడకు చెందిన పార్వతితో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె ఉంది.ఆదివారం సట్వాజీ గూడ గ్రామానికి వచ్చిన నాగ నాథ్ భార్య కాపు రానికి రాలేదని మనస్థాపానికి గురైన అత్తగారి వ్యవసాయ చేనులో పురుగుల మందు తాగి అస్వస్థతకు గురయ్యారు. గ్రామస్తులు, బంధువులు గమనించి వెంటనే 108లో ఆదిలాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

పెద్దకర్మ కార్యక్రమంలో ఆత్రం సుగుణ

ఇంద్రవెల్లి, జూన్ 9: మండల కేంద్రంలోని బుద్దానగర్ కాలనీలోని దళిత సంఘాల నాయకులు కాలే శివాజీ తండ్రి గోపాలరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం పెద్ద కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణ పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, దళిత సంఘాల నాయకులు సర్కాలే శివాజీ, మాస్కే రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నెత్తురోడిన రహదారులు

» వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో ప్రమాదాలు

» ఏడుగురి మృతి, మరో ఏడుగురికి తీవ్ర గాయాలు

పెబ్బేరు/ సదాశివపేట/ కృష్ణకాలనీ, జూన్ 9: రాష్ట్రంలో ఆదివారం రహదారులు నెత్తురోడాయి. వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో జరిగిన మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గుజరాత్‌కు చెందిన జైన సాధువులు విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, ప్రియాంకర్ రాజ్, భగవాన్‌భాయ్, హేమల్ ప్రవీణ్‌షా, పునీత్ మహరాజ్ మత ప్రచారం నిమిత్తం కాలినడకన బయలుదేరి శనివారం రాత్రి వనపర్తి జిల్లా రంగాపురం గ్రామంలో బసచేశారు. తిరిగి ఆదివారం తెల్లవారుజామున బయలుదేరిన వారిని రంగాపురం శివారులో హైదరాబాద్ వైపు నుంచి కర్నూల్ వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. ప్రమాదంలో భగవాన్‌భాయ్(36), హేమల్ ప్రవీణ్‌షా (32) అక్కడికక్కడే మృతి చెందగా, విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, పునీత్ మహరాజ్, ప్రియాంకర్ రాజ్ తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పునీత్ మహరాజ్(50) మృతి చెందారు. మిగిలిన ఇద్దరినీ మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉన్నాల్ గ్రామానికి చెందిన దంపతులు హజీ షాబాజ్ కుటుంబంతో కారులో ఆదివారం హైదరాబాద్ నుంచి బీజాపూర్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది గ్రామ సమీపంలో మహారాష్ట్రకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ అతివేగంగా వారి కారును ఢీకొట్టింది. అదే సమయంలో జహీరాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న తమిళనాడుకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ కూడా బలంగా కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు లారీల మధ్యన కారు ఇరుక్కుని నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో షాబాజ్ భార్య నస్రీన్ బేగం(35), మహారాష్ట్రలోని ముంబైకి చెందిన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ మృత్యుంజయ్ దూబే(45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన హజీ షాబాజ్, అతడి కుమారులు జునైద్, అబ్దుల్లాతో పాటు, మరో లారీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ఘటనలో భూపాలపల్లి జిల్లాలో ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. భూపాలపల్లి జిల్లా కమలాపూర్‌కు చెందిన రేగళ్ల నరేశ్(38), రేగళ్ల ప్రమోద్ (24), రేగళ్ల సిద్దు పని నిమిత్తం ఒకే బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలో మేడారం నుంచి భూపాలపల్లికి వెళ్తున్న కారు అదుపుతప్పి కమలాపూర్ వద్ద వీరి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో ప్రమోద్ మృతి చెందగా.. సిద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.


సంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

విజయవాడ-హైదరాబాద్ హైవేపై దోపిడీ

» కారులో నిద్రిస్తున్న వారిపై దుండగుల దాడి

» ఆపై రూ.3 లక్షల విలువైన ఆభరణాల చోరీ

» నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఘటన

చిట్యాల రూరల్, జూన్ 9: నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున దారిదోపిడీ జరిగింది. సుదీర్ఘ ప్రయాణంతో అలసిపోయిన దంపతులు హైవే పక్కన బస్‌బే మార్గంలో కారులో విశ్రాంతి తీసుకుంటుండగా దొంగలు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం తోట్లపాలెం గ్రామానికి చెందిన పంచాక్షరి-అఖిల దంపతులు. వీరికి ఏడాదిన్నర కుమారుడు దేవాంశ్ ఉన్నాడు. పంచాక్షరికి సోదరి శ్రుతి ఉంది. పంచాక్షరి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ సంస్థలో, శ్రుతి మరో సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. శనివారం తోట్లపాలెం నుంచి పంచాక్షరి-అఖిల దంపతులు, వారి కుమారుడు దేవాంశ్, శ్రుతి కలిసి కారులో శనివారం హైదరాబాద్‌కు బయలుదేరారు. విజయవాడ-హైదరాబాద్ హైవేలోని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తికి వచ్చేసరికి కారు నడుపుతున్న పంచాక్షరి అలసిపోయాడు. నిద్ర వస్తుండటంతో ఆదివారం వేకువజామున 2.30 గంటలకు కారును సర్వీస్ రోడ్డులోని బస్‌బేలో ఓ ట్రాలీ వెనుక వాహనాన్ని నిలిపాడు. కార్ డోర్‌లాక్ వేసి లోపల నిద్రించారు. సుమారు 3.45 గంటల ప్రాంతంలో ఇద్దరు దొంగలు ముఖం కనబడకుండా వస్త్రాలు కట్టుకుని పెద్దబండరాయితో కారు ముందుభాగంలోని కుడి, ఎడమవైపు అద్దాలను ధ్వంసం చేశారు. ముందుసీట్లలో నిద్రిస్తున్న పంచాక్షరిని, శ్రుతిని కారులోంచి బయటకు లాగి రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. పంచాక్షరి వేలికి ఉన్న 10 గ్రాముల బంగారు ఉంగరం, శ్రుతి మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసు, అఖిల మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని సమీపంలోని తోటలోకి పారిపోయారు. దుండగుల దాడిలో గాయపడిన పంచాక్షరి, శ్రుతిలను గమనించిన ఓ వ్యాన్ డ్రైవర్ తన వాహనాన్ని ఆపి.. వారిని చౌటుప్పల్‌లోని ప్రభుత్వాస్పత్రికి, అక్కడి నుంచి నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తీసుకెళ్లాడు. కాగా, దోపిడీ జరిగిన ప్రాంతాన్ని నల్లగొండ ఎస్పీ చందనాదీప్తి ఆదివారం పరిశీలించారు.

అమరావతిలో మొదలైన పనులు

200 పొక్లెయిన్లతో జంగిల్ క్లియరెన్స్.. పిచ్చి మొక్కలు తొలగింపు

» రహదారుల బాగు పనులు షురూ

» ఆగిపోయిన నిర్మాణాలు ప్రారంభం

» రాజధానిలో సీఎస్ సుడిగాలి పర్యటన

తుళ్లూరు, జూన్ 9: గత ఐదేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మళ్లీ నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అమరావతిలో నిలిచిపోయిన వివిధ భవన నిర్మాణ పనులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదివారం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా రాజధాని ప్రాంతానికి గతంలో భూమి పూజ జరిగిన ఉద్దండరాయునిపాలెంలోని సీఆర్‌డీఏ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. రాయపూడి రెవెన్యూలో నిర్మాణం పూర్తికావచ్చిన సీఆర్డీఏ రీజినల్ కార్యాలయాన్ని, అఖిల భారత సర్వీసు అధికారుల నివాసం సముదాయ భవనాలను, ఎమ్మెల్యేల క్వార్టర్లు, ఏపీ ఎన్జీవో నివాస భవనాల సముదాయాలను.. హైకోర్టు తదితర ప్రాంతాలను సీఎస్ పరిశీలించారు. శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల పౌండేషన్ వరకు వచ్చి ఆగిపోయిన ప్రాంతాల్లో పర్యటించారు. రాజధాని ప్రాంతం చిట్టడవిలా మారి ఉండడంతో తొలుత పెద్దఎత్తున జంగిల్ క్లియరెన్స్ పనులకు ఆదేశించారు. 200 పొక్లెయిన్లు చిట్టడవిగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యాయి. పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారు. రోడ్లు బాగు చేయడంతోపాటు గతంలో జరిగిన నిర్మాణాల వద్ద మళ్లీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా, జంగిల్ క్లియరెన్స్ పనులు వెంటనే పూర్తిచేయాలని సీఎస్ నీరబ్ కుమార్ సూచించారు. రాజధానిలో అన్నిచోట్లా వీధి లైట్లు వెలగాలని సీఆర్డీయే అధికారులను ఆదేశించారు. ఈ నెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో సీఎస్ అమరావతి పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. సీఎస్‌తో పాటు సీఆర్డీఏ కమిషనర్ వివేక్, అదనపు కమిషనర్, సీఆర్డీఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా సీఎస్ విలేకరులతో మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన పనులు చేయడానికి 25 ప్రదేశాలను గుర్తించామని చెప్పారు. రాజధాని రైతుల వార్షిక కౌలును త్వరలోనే అందజేస్తామని చెప్పారు. రాజధానిలో చంద్రబాబు అప్పగించిన పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులు ముమ్మరం చేస్తామని ప్రకటించారు. రేయింబవళ్లు జేసీబీ యంత్రాలు జంగిల్ క్లియరెన్స్ పనులలో నిమగ్నమయ్యాయని, ఇప్పటికే 80 యంత్రాలు పనులు చేస్తున్నాయని తెలిపారు. నిర్మాణంలో వినియోగించి తుప్పుపట్టిన ఇనుము విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకుంటామని సీఎస్ పేర్కొన్నారు.


రాజధాని అమరావతిలో పర్యటించిన ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

చకచకా పనులు

» చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లు పరిశీలించిన సీఎస్, డీజీపీ

గన్నవరం, జూన్ 9: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ నెల 12వ తేదీన కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో నిర్వహించే ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం 17 ఎకరాల విస్తీర్ణంలో సీనియర్ అధికారులు, టీడీపీ నేతల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు ఆదివారం పరిశీలించారు. 60 మంది కూర్చునే విధంగా 80 అడుగుల వెడల్పు, 60 అడుగుల పొడువు, 8 అడుగల ఎత్తులో స్టేజీని నిర్మిస్తున్నారు. వీవీఐపీలు, వీఐపీలు, ప్రజల కోసం 800 అడుగుల పొడవు, 420 అడుగుల వెడల్పు ఉన్న జర్మన్ హ్యాంగర్స్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని మోదీతోపాటు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖులు వస్తుండటంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో బాలింత మృతి!

» వైద్యుల నిర్లక్ష్యం వల్లేనని ఆందోళన

» రూ.8 లక్షల పరిహారంతో రాజీ!

గద్వాల క్రైం, జూన్ 9: కాన్పు కోసం వచ్చిన ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో ఆస్పత్రిలో చనిపోయింది. అయితే, డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయిందని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. జోగుళాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం కొండపల్లి గ్రామానికి చెందిన శివలీల(19)కు గత ఏడాది అదే మండలంలోని కుర్వపల్లికి చెందిన రాజుతో వివాహమైంది. నిండు చూలాలు అయిన శివలీలను ఈనెల 5న కాన్పు కోసం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గర్భంలోని బిడ్డ హృదయస్పందన సక్రమంగా లేదని, వెంటనే సిజేరియన్ చేయాలని వైద్యులు సూచించారు. మరుసటి రోజు సిజేరియన్ చేయగా శివలీలకు మగ శిశువు జన్మించాడు. అయితే ప్రసవం అయిన వెంటనే బాలింత కోమాలోకి వెళ్లింది. దాంతో ఆమెను ఆస్పత్రి సిబ్బంది కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శనివారం అర్ధరాత్రి బాలింత మృతి చెందిందని కర్నూల్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. అయితే శివలీల అంతకుముందే చనిపోయిందని, అయినా వైద్యులు దాచిపెట్టారని ఆమె బంధువులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యమే శివలీల చనిపోయిందని గద్వాలలోని ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అయితే కుర్వపల్లికి చెందిన ఓ నాయకుడు బాధిత కుటుంబానికి రూ.8లక్షల పరిహారం ఇచ్చేలా మాట్లాడి పంచాయితీ తెంచినట్లు తెలిసింది.

జూరాలకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అమరచింత, జూన్ 9: జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల పరిధిలోని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఆదివారం జూరాల ప్రాజెక్టుకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. జూరాల ప్రాజెక్టులో గత వారం 3.744 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ప్రస్తుతం నీటి నిల్వ 4.618 టీఎంసీలకు చేరింది. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో రెండు రోజులుగా జూరాలకు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉంటోంది. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి సత్యసాయి పంప్ హౌస్‌ల ద్వారా సాగునీటి సరఫరా, ఇతర అవసరాలకు 149 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

సారీ తమ్ముడు చచ్చిపోతున్నా..

» భార్య వివాహేతర సంబంధం

» మనోవేదనతో భర్త ఆత్మహత్య

» చనిపోయే ముందు సెల్ఫీ వీడియో

హుజూర్‌నగర్, జూన్ 9: "అరె తమ్ముడు, నా పిల్లలను మంచిగా చూసుకోరా. చెల్లి స్వప్న.. నేను చచ్చిపోతున్నా! మన కుటుంబాల్లో ఇలాంటి వాళ్లు ఉండొద్దు. ఎంతకైనా పోరాడు, వదలొద్దు".. అంటూ భార్య వ్యవహారంతో విసుగుచెందిన ఓ భర్త ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియోలో వెళ్లగక్కిన ఆవేదన ఇది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోవడం, వద్దని వారించినా వినకపోవడంతో విసుగెత్తిన భర్త బలవన్మరణానికి పాల్పడ్డాడు. హుజూర్‌నగర్‌కు చెందిన చిట్టిప్రోలు రంజిత్(35) వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్. మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మహిళను 14 ఏళ్ల కిందట ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్థానికంగా సీతారాంనగర్ కాలనీలో రంజిత్ కుటుంబం అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. తన భార్య ఒక హోటల్ యజమాని కుమారుడితో వివాహేతర సంబంధం నెరుపుతున్నట్లు రంజిత్‌కు తెలిసింది. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ ఘర్షణ జరిగేది. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం రంజిత్ భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన రంజిత్ తన పిల్లలను తీస్కోని మఠంపల్లిలోని చెల్లెలి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం హుజూర్‌నగర్‌కు తిరిగొచ్చిన రంజిత్ ఇంట్లో ఉరివేసుకున్నాడు. అంతకు ముందే సెల్ఫీ వీడియోలో తన చావబోతున్నానని, అందుకు భార్య తీరు కారణమని, తన పిల్లలను బాగా చూసుకోవాలని తమ్ముడు, చెల్లెల్ని వేడుకున్నాడు. శనివారం సాయంత్రం రంజిత్ ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో పక్కింటి వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. రంజిత్ తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు. కాగా రంజిత్ పెట్టుకున్న సెల్ఫీ వీడియో వాట్సాప్ స్టేటస్‌ను అతని మిత్రుడు ఆలస్యంగా గమనించడంతో ఈ వీడియో వ్యవహారం బయటకు వచ్చింది. కాగా, రంజిత్ మృతికి కారణమైన భార్య, హోటల్ యజమాని కుమారుడిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు సమాచారం. హోటల్ యజమాని కుమారుడు, రంజిత్ భార్యను కేసు నుంచి తప్పించేందుకు కొంతమంది కీలక నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.


రంజిత్(ఫైల్)

టెస్కాబ్‌లో అవిశ్వాసంపై నేటి సమావేశం రద్దు!

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్)లో సోమవారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మానంపై సమావేశం రద్దు అయ్యింది. ఇప్పటి వరకు టెస్కాబ్ చైర్మన్‌గా కొనసాగిన కొండూరు రవీందర్‌రావు, వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలపై పాలకవర్గ సభ్యులు ఇటీవల అవిశ్వాస తీర్మానం పెడుతూ నోటీసు ఇచ్చిన విషయం విదితమే. అయితే అవిశ్వాసాన్ని ఎదుర్కోవటం ఇష్టం లేని రవీందర్‌రావు, మహేందర్‌రెడ్డి ఇటీవల తమ చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులకు రాజీనామా చేశారు. దీంతో అవిశ్వాసంపై సమావేశంతో అవసరం లేకుండాపోయింది. అయితే పాలకవర్గాన్ని ఎన్నుకోవటానికి నేడో, రేపో సమావేశం కానున్నారు. మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని టెస్కాబ్ చైర్మన్‌గా చేయటానికి ముఖ్యమంత్రి, మంత్రివర్గం సుముఖంగా ఉన్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే ఎన్నిక నిర్వహించనున్నారు. ఒకటి, రెండు రోజుల్లో టెస్కాబ్ పాలకవర్గ ఎన్నికలు లాంఛనంగా జరగనున్నాయి.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

» పొలంలో కరెంటు షాక్‌తో అన్నదాత మృతి

పాపన్నపేట/నార్కట్‌పల్లి, జూన్ 9: ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగుల మందు తాగిన ఓ రైతు చికిత్స పొందుతూ మృతిచెందాడు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో టప్ప మల్లేశం(38) అనే రైతు కౌలుకు వ్యవసాయం చేస్తున్నాడు. వడగళ్ల వానతో పంట దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రుణభారం పెరిగిపోవడంతో గత నెల 30న కౌలు తీసుకున్న పొలం వద్ద పురుగు మందు తాగాడు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఇక, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బెండల్‌పహాడ్‌కు చెందిన యానాల కృష్ణారెడ్డి (58) అనే రైతు విద్యుదాఘాతంతో పొలంలోనే ప్రాణాలు వదిలాడు. కౌలుకు తీసుకున్న పొలంలో ఉన్న బోరు మోటారుకు మరమ్మతులు చేయించి, ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు.

సైబర్ బాధితులకు రూ.7.9 కోట్లు రికవరీ చేశాం

» టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా మోసపోయిన బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్ము రికవరీ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ లీగల్ సర్వీసెస్ అథారిటీ (టీజీఎస్ఎస్‌ఏ), టీజీసీఎస్‌బీ సంయుక్తంగా అన్ని జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల అధికారుల సమన్వయంతో ఈనెల 8న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ విజయవంతమైందని ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. టీజీసీఎస్‌బీలో 4,144 కేసులు నమోదు కాగా, జాతీయ లోక్ అదాలత్‌లో 2,973 కేసుల్లో బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్మును తిరిగి ఇప్పించగలిగామని వివరించారు. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన లోక్ అదాలత్‌లోనూ 803 కేసులను పరిష్కరించి సైబర్ నేరగాళ్లు కొట్టేసిన రూ.3,66,83,748ను బాధితులకు ఇప్పించినట్లు వెల్లడించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

'హాక్ ఐ' హ్యాకర్ అరెస్టు

» ఢిల్లీలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హాక్ ఐ, టీఎస్ కాప్, ఎస్ఎంఎస్ పోర్టల్ యాప్‌లను హ్యాక్ చేసి డేటా చోరీ చేసిన హ్యాకర్‌ను అరెస్టు చేసినట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఈ నెల 8న ఢిల్లీలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హ్యాకర్ చోరీ వివరాలను databreachforum.st లో పోస్టు చేసి, ఆ డేటాను 150 డాలర్ల (రూ.12,529)కు అమ్మకానికి పెట్టాడని తెలిపారు. ఆసక్తి గలవారు సంప్రదించడానికి టెలిగ్రామ్ ఐడీలు కూడా అందులో ఉంచినట్లు డీజీపీ వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అధునాతన సాంకేతికతతో ఢిల్లీలో 20ఏళ్ల జతిన్ కుమార్(యూపీకి చెందిన)ను నిందితుడిగా గుర్తించారన్నారు. అతడిని ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తీసుకురానున్నట్లు వివరించారు. కాగా, హాక్‌ఐ యాప్ డేటాలో మొబైల్ నంబర్, చిరునామా, ఈమెయిల్ ఐడీ వంటి సమాచారమే ఉంటుందని.. డీజీపీ తెలిపారు. వినియోగదారుల వ్యక్తిగత సమాచారం లీక్ కాలేదన్నారు.

వానాకాలం మొదలైనా పెట్టుబడి సాయమేదీ?

» రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు

» విత్తనాల కొరత రాకుండా చూడటంలో విఫలం: హరీశ్‌రావు

నంగునూరు, జూన్ 9: వానాకాలం మొదలైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. విత్తనాలకు కొరత లేకుండా చూడటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలో రైతు నాగేంద్రం సాగుచేసిన ఆయిల్ పామ్ మొదటి పంట కోత పనులు ఆదివారం చేపట్టగా.. హరీశ్‌రావు ఆ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి మాట్లాడారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. పంట బోనస్ హామీ బోగస్‌లా మారిందని విమర్శించారు. కేవలం సన్న వడ్లకే బోనస్ అనడం మాట తప్పడమేనన్నారు. రాష్ట్రంలో 90శాతం మంది రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. అలాగే, పామాయిల్ దిగుమతిపై తొలగించిన సుంకాన్ని మళ్లీ విధించాలని హరీశ్‌రావు ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ రైతులను ప్రోత్సహించాలన్నారు.


ఆయిల్ పామ్ గెలను పరిశీలిస్తున్న హరీశ్‌రావు

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 20 సంచిక (Issue) : 232
శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: శే.ఉ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45
నిజామాబాద్ సిటీ*
Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda and Bengaluru

'మరిన్ని వైద్య సేవలు అభినందనీయం'

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 9: పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే సదుద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో కొత్తగా పలు చికిత్సలను చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో చేరడంతో పాటు మరిన్ని వైద్య సేవలను కల్పిస్తూ తీసుకున్న నిర్ణయంపై సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాలూరి మాట్లాడుతూ 65 చికిత్స విధానాలతో పాటు ఆయుష్మాన్ భారత్ పరిధిలోని 98 చికిత్స విధానాలను జాబితాలో చేర్చడంతో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

ఆదిలాబాద్ రూరల్, జూన్ 9: వానాకాలం సీజన్‌లో భాగంగా భారీ వర్షాలు కురిసిన తర్వాతే రైతులు పంట పొలాల్లో విత్తనాలు విత్తుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పొచ్చెర గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు విత్తే టప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అశ్రాఫ్, ఏఈవో ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ప్రోత్సాహకాలు.. ఇంకెప్పుడు?


● మరుగూడ గ్రామ పంచాయతీ

- జిల్లాలో ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ఇప్పటికీ అందని ప్రోత్సాహక నిధులు
- 2019లో వందకు పైగా పంచాయతీలకు సర్పంచ్‌ల ఏకగ్రీవ ఎన్నిక
- సర్పంచుల పదవీ కాలం ముగిసి రోజులు గడుస్తోంది..
- ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామ పంచాయతీలు
- నిధుల కోసం వారికీ తప్పని తిప్పలు
- సమీపిస్తున్న పంచాయతీ ఎన్నికలు
- జిల్లావ్యాప్తంగా 468 పంచాయతీలు

ఉట్నూర్, జూన్ 9: జిల్లాలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ప్రోత్సాహకాలు అందక పోయినప్పటికీ సర్పంచ్‌ల పదవి కాలం ఎప్పుడో ముగిసింది. 2019లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఏకగ్రీవంగా సర్పంచ్‌లను ఎన్నుకున్న గ్రామాలకు ప్రోత్సాహక నిధులు అందిస్తామని ప్రకటించడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ పదవులుపోయిన ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక నిధులు ఇంకా అందలేదని, అదే కాకుండా గ్రామాల అభివృద్ధికి తాము చేసిన ఖర్చులకు సంబంధించిన నిధులు కూడా ప్రభుత్వం మంజూరు చేయలేదని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై గ్రామీణ ప్రాంతాల ప్రజలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విచారం వ్యక్తం చేస్తున్నారు. 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవ పంచాయతీలకు అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కొక్క పంచాయతీకి రూ.9.20 లక్షల నిధులను నజరానాగా అందించింది. ఇదే అదునుగా 2019లో కూడా ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు నిధులు అందిస్తుందని ప్రజలు భావించారు. జిల్లాలో వందకు పైగా పంచాయతీల సర్పంచ్‌లను ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలో మొత్తం 18 మండలాలు ఉండగా.. ఆదిలాబాద్ అర్బన్ మండలం మినహాయించి మిగతా 17 మండలాల్లో 468 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో ఉట్నూర్ గ్రామ పంచాయతీ ఎన్నికలు నిలిచిపోవడంతో మిగతా 467 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. జిల్లాలో ఒక వందకు పైగా గ్రామ పంచాయతీల ప్రజలు సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా ఉట్నూర్ మండలంలో 36 గ్రామ పంచాయతీలకు గాను చెరువుగూడం, శ్యామ్‌నాయక్ తండా, తాండ్ర, బాబాపూర్, లక్కేటిపేట, కామాయిపేట, మత్తడిగూడ, కన్నపూర్, గంగాపూర్, నర్సాపూర్, మరుగుడ, సాకేర, చింతకర్ర, ఘన్పూర్, జమల్తాండ కుమ్మరితండా ఇలా మొత్తం 16 గ్రామ పంచాయతీలలో ఏకగ్రీవంగా సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంద్రవెల్లి మండలంలో మొత్తం 23 గ్రామ పంచాయతీలు ఉండగా.. దేవాపూర్, హర్కాపూర్ తండా, పిప్పిరి, పిట్టబొంగరం, సమక, తుమ్మగూడ, ఏమాయికుంటా, గట్టేపల్లి తొమ్మిది గ్రామ పంచాయతీలలో ప్రజలు సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే నార్నూర్ మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా బేతాల్‌గూడ, గంగాపూర్, జండ, కయిర్ దాటవా, కంపూర్, మహాగావ్‌తో కలిపి ఆరు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. గాదిగూడ మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉండగా ఖండ్వా, కునికాస, లోకారి, రాంపూర్, రేమన్‌కసా, సాంగ్వి, పంచాయతీలలో సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలో చించుఘాట, పెద్దమాలేబోరేగావ్, దిమ్మ, ఖండాల, యశ్వంత్‌గూడ, చాంతలపూడి, తాప్పాచించుదరి, అల్లికోరి, అసోద పంచాయతీలు బేల మండలంలో 7, భీంపూర్, బెదోడ, కాప్సితో పాటు మరో 10, బోథ్ మండలంలో 11, ఇచ్చోడ మండలంలో ఐదు, గుడిహత్నూర్ మండలంలో 9, జైనథ్ మండలంలో 6, నేరడిగొండ మండలంలో 16, సిరికొండ మండలంలో 9, తలమడుగు మండలంలో 16, తాంసి మండలంలో 8, గ్రామ పంచాయతీలకు ప్రజలు సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం రూ.10లక్షలు వంతున ప్రోత్సాహకాలు ఇస్తే గ్రామాల అభివృద్ధికి బాటలు పడేవని మాజీ సర్పంచ్‌లు అంటున్నారు.

నిధులు రాక ఇబ్బందులు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరగాలని భావిస్తూ కేంద్రం నిధులు ఇస్తున్నా.. గత రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వక పోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లు ఇబ్బందులు పడ్డారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నప్పటికీ ఆ నిధుల నుంచి 25 శాతం పారిశుధ్యానికి 25 శాతం తాగునీటి అవసరాలకు, మరో 50 శాతం ఇతర అవసరాలకు కేటాయిస్తూ పనులను చేపడుతు వచ్చారు. కేంద్ర నిధులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో సర్పంచ్‌లు అపసోపాలు పడుతూ కాలం గట్టెక్కించారు. వస్తున్న నిధుల నుంచి విద్యుత్ బిల్లులు, మురికి కాలువలు అంతర్గత రోడ్లు, పారిశుధ్య కార్మికుల వేతనాలు, ట్రాక్టర్ల ఈఎంఐలకు చెల్లిస్తుం డడంతో ఇబ్బందులు పడ్డామని అప్పటి సర్పంచ్‌లు ఆరోపిస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్న స్పెషల్ ఆఫీసర్లు

గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. గ్రామ పంచాయతీలకు సక్రమంగా నిధులు రాకపోతుండడంతో ప్రత్యేక ఆఫీసర్లు సైతం ఇబ్బందులు పడుతున్నారు. గత ఆరు నెలలుగా ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ప్రభుత్వం సైతం నిధులు విడుదల చేయలేక పోయిందని ఎన్నికల కోడ్ ముగిసినందున నిధులు వస్తాయన్న ఆశను అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

సమీపిస్తున్న పంచాయతీ ఎన్నికలు

2019లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఐదేళ్లు పూర్తి అయ్యాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు నిధులు కాపోయేసరికి ఈ సారి ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టాలని ఏకగ్రీవ పంచాయతీల ప్రజలు భావిస్తున్నారు. గతంలో పని చేసిన మాజీ సర్పంచ్‌లు పనపులు చేసి అప్పుల పాలు అయ్యామని పేర్కొంటున్నారు. తాము చేసిన పనులకు ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు. జూన్ మాసంలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించినప్పటికీ అనివార్య కారణాల వల్ల అక్టోబర్ మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నందున పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీల నిధులు వెంటనే విడుదల చేయాలని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు కోరుతున్నారు.



ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి

: కొడప నాగమణిబాపురావు, మాజీ సర్పంచ్, మారుగూడ



ఉట్నూర్ మండలంలోని మారుగూడ గ్రామ పంచాయతీకి జరిగిన ఎన్నికల్లో ప్రజలు తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల రూపాయలు ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటించినా.. ఇప్పటికీ ఇవ్వలేక పోయింది.

బిల్లులు మంజూరు చేయాలి

: పెందూర్ జుగాదిరావు, మాజీ సర్పంచ్, కన్నాపూర్



మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం చిన్న గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసిన విధంగా ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేయాలి. తమ పదవుల కాలం అయిపోయినప్పటికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. పని చేసిన నిధులు విడుదల కాక పోవడంతో సర్పంచ్‌లందరు అప్పుల్లో కూరుకు పోయారు.

సంక్షిప్త సమాచారం


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజార్షిషా

నేటి నుంచి ప్రజావాణి కార్యక్రమం

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 9: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల విభాగం కార్యక్రమంను సోమవారం నుంచి యదావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజార్షిషా ఒక ప్రకటనలో తెలిపారు.ఈకార్యక్రమం కలెక్టరేట్ సమావేశ మందిరంలోనిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజా ఫిర్యాదుల విభాగం కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు.తిరిగి యధావిధిగా కొనసాగుతుందని జిలా కలెక్టర్ తెలిపారు.

రహదారికి మరమ్మతులు

బోథ్,జూన్ 9: మండల కేంద్రం నుంచి 44వ జాతీయ రహదారి వరకు బోథ్ - నిర్మల్ - ఆదిలా బాద్ వెళ్లే రోడ్డుకు ప్యాచ్ వర్క్ పనులు చేపట్టడం జరుగుతుందని ఆర్అండ్‌బీ డీఈ సునీల్ తెలిపారు.ఆదివారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ 44వ జాతీయ రహదారి నుంచి బోథ్ వరకు రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయని ఫలితంగా ద్విచక్ర వాహ నాలు ఆటోల వారికి ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం రోడుపై చిన్న చిన్న గుంతలు పూడ్చి వేయడం జరుగుతుందన్నారు. వాస్తవాఇనకి బోథ్ క్రాస్ రోడ్డు నుంచి పొచ్చెర క్రాస్ రోడ్డు వరకు మరమ్మతులు చేసేందుకు నిర్ణయించామన్నారు. అయితే అక్కడి నుంచి బోథ్ వరకు చిన్న చిన్న గుంతలు ఉన్నందున వాటిని సైతం మూసివేయాలని నిర్ణయించామన్నారు. వర్షాకాలం అనంతరం అవసరమైతే రోడ్డుపై బీటీ రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.గుంతలు మూసివేసినట్లయితే రోడ్డు ప్రమాదాలు నివారించే ఆస్కారం ఉంటుందన్నారు.

బీర్సాముండా వర్ధంతి వేడుకలు

ఇచ్చోడ, జూన్ 9: మండల కేంద్రంలోని కొమురం భీం భవనంలో ఆదివారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో భగవాన్ బీర్సాముండా వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్ మాట్లాడుతూ.. భూమిభుక్తి కోసం బ్రిటిష్ వారితో విరోచితంగా పోరాడి అమ రుడైన బీర్సా ముండా ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ మండల కార్యదర్శి సిడాం మురళీకృష్ణ,ప్రధాన్ సమాజ డివిజన్ అధ్యక్షుడు గెడం నాగేందర్, నాయకులు మెస్రం దేవరావ్,మాడవి భీంరావ్, విశ్వనాథ్, గంగారం, భీంరావ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


బీర్సాముండా వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రశాంతంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష


పరీక్ష కేంద్రంలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు


పరీక్ష కేంద్రంను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ రాజార్షిషా


అభ్యర్థులను క్షుణంగా పరిశీలిస్తున్న సిబ్బంది

- 6729 మంది అభ్యర్థులకు గాను 5469 హాజరు
- 1260 మంది అభ్యర్థులు గైర్హాజరు
- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ
- నిమిషం నిబంధన అమలు.. కేంద్రాల వద్ద 144 సెక్షన్

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 9: జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. 18 పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులను కల్పించేలా అధికారులు తగు చర్యలు చేపట్టారు.టీజీపీఎస్సీ ద్వారా జరుగుతున్న పరీక్ష నిర్వహణపై జిల్లా కలెక్టర్ రాజార్షిషా గత కొన్ని రోజులుగా ప్రత్యేక దృష్టి సారించారు. అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేశారు. కాగా ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించిన గ్రూప్ -1 పరీక్ష ప్రశాంతంగా కొనసాగింది. మొత్తం 6729 మంది అభ్యర్థులకు గాను 5469 మంది అభ్యర్థులు హాజరు కాగా 1260 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. నిమిషం నిబంధన అమల్లో ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. అభ్యర్థులను క్షుణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించారు. ఉదయమే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్న అభ్యర్థులు తమ హాల్ టికెట్ నెంబర్లను సరి చూసుకున్నారు. 10గంటల లోపే అభ్యర్థులను సిబ్బంది లోనికి పంపించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు అస్కారం లేకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాకలెక్టర్ రాజార్షిషాతో పాటు జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. కాగా జిల్లా కలెక్టర్ రాజార్షిసా బంగారి గూడలోని తెలంగాణ మోడల్ స్కూల్, టీచర్స్ కాలనీలోని ఎస్ఆర్ డిజీ స్కూల్, మావలలోని శ్రీచైతన్య స్కూల్, ఎస్టీ థామస్ స్కూల్, నలందా జూనియర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. ఎప్పటి కప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేస్తూ అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని సూచించారు. అలాగే అదే విధంగా స్థానిక విద్యార్థి కళాశాల, సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ స్కూల్‌లో నిర్వహిస్తున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ రాజార్షిషా మాట్లాడుతూ గ్రూప్ -1 పరీక్ష ప్రశాంతంగా ముగిసేలా అవసరమైన పూర్తి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేయడం జరిగిందని వివరించారు. అన్ని కేంద్రాల్లో పరీక్ష ప్రశాంతంగా కొనసాగుతుందని వెల్లడించారు.అదే విధంగా జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్ష జరుగుతున్న 18కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్రాల చుట్టు పక్కల జిరాక్స్, ఇంటర్నెట్ కేంద్రాలను మూసి వేసినట్లు పేర్కొన్నారు.



పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తులో డీఎస్పీ, పోలీసులు

సోనాలలో గ్రామ దేవతలకు పూజలు


గ్రామంలోని పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న గ్రామ పెద్దలు

బోథ్, జూన్ 9: మండలంలోని సోనాల గ్రామంలో ఆదివారం గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఏడాది గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు మేకలను బలి ఇచ్చారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం ముందు ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఈర్ల నడిపి బాపు, కొండ ముత్తన్న, మురళి, సుభాష్, సూర్య, రామగిరి శ్రీనివాస్, బోరే రవీందర్, బంటు, జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రజక సంఘ అభివృద్ధికి కృషి చేస్తా

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 9: రజక సంఘం అభివృద్ధికి తనవంతుగా ఎల్లవేళలా సహకారం అందించడానికి ముందుంటానని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ తెలిపారు. ఇటీవల ఎన్నికైన పట్టణ రజక సంఘం నేతలు ఆదివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా నూతన సంఘం ప్రతినిధులను శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించి వారికి అభినంద నలు తెలిపారు. స్థానిక సంఘం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను నేతలు వివరించగా వారికి తన వంతు సహకారం ఉంటుందని గంగాధర్ పేర్కొన్నారు. ఈసందర్భంగా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన రజక సంఘం నేతలను కలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సంఘభవన ఆవరణలోనే నాంచారమ్మ దేవస్థానం అభివృద్ధికి తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ప్రకటించారు. భవి ష్యత్తులోను తనవంతు సహకారం ఎల్లవేళల అంది స్తానని స్పష్టం చేశారు.కార్యక్రమంలో రజకసం ఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంతోష్, వినోద్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీ షెడ్యూల్

ఉట్నూర్, జూన్ 9: గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతుల కౌన్సిలింగ్ ఉత్త ర్వులు మరో రెండు రోజుల్లో విడుదల కానున్నాయని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్య క్షుడు పెంద్యాల విజయ్‌శేఖర్,జిల్లా గౌరవ అధ్యక్షుడు మడావి లక్ష్మణ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధించిన ఫైల్ పై ముఖ్య మంత్రి సంతకం అవసరం ఉన్నందున రాష్ట్ర నాయకులు సోమవారం ప్రత్యేకంగా ముఖ్య మంత్రితో పాటు ఉన్నతాధి కారులను కలిసి కృషి చేస్తారన్నారు. ఈ విషయంలో గత వారం రోజులుగా రాష్ట్ర నాయకులు ఉన్నతాధి కారులతో చర్చించడం జరిగిందని,దీంతో పాటు భాషాపండితుల అప్రిటేషన్ పీఈటీల అప్లికేషన్ కొరకు కూడా సంఘం కృషి చేస్తుందన్నారు. పోస్టులు అబ్రివేషన్ కూడా ఈ మధ్యలోనే పూర్తి అయి సంబంధిత ఉత్తర్వులు జారీ అవుతాయని, బదిలీలు పదోన్నతుల విషయంలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు ఎవరో ఆందోళన చెందవల్సిన అవసరం లేదని తెలిపారు.

12న మండల సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయండి

జైనథ్, జూన్ 9: జైనథ్ మండల కేంద్రంలో గల రైతువేదిక భవనంలో ఈ నెల 12న జరిగే జైనథ్ మండల సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని జైనథ్ మండల ఎంపీడీవో రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం11గంటలకు నిర్వ హించే ఈకార్యక్రమాన్ని ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, మండల ఎంపీటీసీలు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ఆయా గ్రామాలప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులు ఆయాశాఖల అధికారులు తమ సంపూర్ణ సమాచారంతో హాజరై జయప్రదం చేయాలని ఎంపీడీవో పేర్కొన్నారు.



పెళ్లి తరువాత చాలామంది మహిళలు ఇళ్లకే పరిమితమై పోతారు. **జ్యోతి శ్రీవాస్తవ** పరిస్థితీ అదే. ఇంజనీరింగ్ చదివి... రాకెట్లు డిజైన్ చేసిన ఆమె కెరీర్... వివాహం అయ్యాక అమాంతం ఆగిపోయింది. కానీ బిడ్డ పుట్టాక... ఆమె ఆలోచనే మారిపోయింది. ఒక తల్లిగా గడించిన అనుభవాన్ని... ఫుడ్ బ్రాండ్‌గా మార్చి... పారిశ్రామికవేత్తగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. నేడు ఎందరో తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు.

ఆ తల్లులకు వందనం

"అశోక విశ్వవిద్యాలయం ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం... 73 శాతం మంది భారతీయ మహిళలు మొదటి బిడ్డ పుట్టాక ఉద్యోగం వదిలేస్తున్నారట. ఆ నివేదిక చదివాక ఆశ్చర్యం అనిపించింది. ఇల్లు, పిల్లలు, బాధ్యతలంటూ ఆడవారు తమ కెరీర్ గురించి ఆలోచించడంలేదు. వెనక్కి తిరిగి చూసుకొంటే... నా పరిస్థితీ అదే. మా స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్. కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశాను. వెంటనే ఉద్యోగం వచ్చింది. వృత్తిలో భాగంగా భారత సైన్యం కోసం రాకెట్లు డిజైనింగ్ చేశాను. అది నాకు ఎంతో ఇష్టమైన కొలువు. దాని కోసం నానోటెక్నాలజీ, రాకెట్ ప్రొపెల్లెంట్స్‌లో స్పెషలైజేషన్ చేశాను. అయితే అక్కడ విపరీతమైన పని. క్షణం తీరిక దొరికేది కాదు. జీతం మాత్రం చాలా తక్కువ. పనికి... జీతానికి పొంతన లేదు. దాంతో రెండున్నరేళ్ల తరువాత, అంటే 2018లో ఉద్యోగం వదిలేశాను. అనంతరం ఫ్రీలాన్సర్‌గా కొన్ని వాయుసేన ప్రాజెక్ట్స్‌కు పని చేశాను. ఎందుకో అది కూడా నాకు సంతృప్తినివ్వలేదు. అదే సమయంలో నాకు పెళ్లయింది. కొన్నాళ్లు ప్రాజెక్ట్స్ కొనసాగించాను.

అనుభవం నుంచి...

ఏడాది తరువాత నేను గర్భవతిని అయ్యాను. అప్పుడు మొదలయ్యాయి నా కష్టాలు. పుట్టబోయే బిడ్డ కోసమే కాదు... నా గురించి కూడా నేను శ్రద్ధ తీసుకోవాలి కదా. అందుకే ప్రాజెక్ట్స్ అన్నీ పక్కన పెట్టేశాను. బాబు పుట్టాడు. తల్లి పాలు పట్టే విషయంలో సమస్యలు ఎదురయ్యాయి. ఆ తరువాత వాడికి అందించే ఆహారం విషయంలోనూ అయోమయం. ఒక తల్లిగా పిల్లాడికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలనేది నా తపన. చిరుధాన్యాల్లో అయితే పోషకాలు పుష్కలంగా ఉంటాయని, కొన్ని రోగాలను నయం చేసే శక్తి కూడా వాటిల్లో ఉందని అర్థమైంది. తల్లి పాలలోని గుణాలు ఇందులోనూ ఉన్నాయి. మిల్లెట్స్ పిల్లల ఎదుగుదలను గణనీయంగా పెంచుతాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వీటన్నటి నేపథ్యంలో దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని పించింది.

ప్రత్యేక కోర్సులు చదివి...

బిడ్డ పోషణకు సంబంధించి పూర్తి అవగాహన కావాలి. అందు కోసం యునిసెఫ్ 'ఐవైసీఎఫ్' (ఇన్‌ఫ్యాంట్ అండ్ యంగ్ చైల్డ్ ఫీడింగ్) కోర్సు చదివాను. దాంతోపాటే 'చైల్డ్ అండ్ మెటర్నల్ న్యూట్రిషన్' సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశాను. ఆ తరువాత నాలాంటి తల్లులకు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పించేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో 'లిటిల్ చెర్రీ మామ్' పేరుతో పేజీ ఒకటి తెరిచాను. కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నాకు ఫుడ్ ప్రాసెసింగ్ మీద అవగాహన ఉంది. భారీ ప్రాజెక్టులకు పని చేసిన అనుభవం ఉంది. అందుకే ఎవరో తెలిసీ తెలియక అన్న మాటలు నేను పట్టించుకోలేదు. నేను అందించే సమాచారం కొందరు చంటి బిడ్డల తల్లులకైనా చేరితే చాలనుకున్నాను.

> ఆరంభంలో కొందరు నన్ను ఎగతాళి చేశారు. హేళనగా మాట్లాడారు. 'ఈమెకేం తెలుసు' అన్నట్టు కొందరు బంధువుల, స్నేహితులు నా మీద జోక్‌లు వేశారు. 'నాడు మంచి ఉద్యోగం వదిలి తప్పు చేశావు' అన్నారు. అవేవీ పట్టించుకోలేదు.



మా అబ్బాయి పేరుతో...

పసి పిల్లల ఎదుగుదలకు సంబంధించి ఆయుర్వేదంలో పేర్కొన్న వివిధ రకాల మూలికల గురించి కూడా చదివాను. వాటి ఔషధ గుణాలకు సంబంధించిన సమాచారం సేకరించి పెట్టుకున్నా. వీటన్నిటినీ క్రోడీకరించి, మిల్లెట్స్‌తో రోజుకు మూడు రకాల వంటలు ప్రయత్నించాను. పోషక విలువలే కాదు, రుచి కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నా. ఎందుకంటే రుచికరంగా లేకపోతే పిల్లలు ముట్టుకోరు. అలా కొన్ని రెసిపీలు సిద్ధమయ్యాక మా అబ్బాయి పేరుతో చిరుధాన్యాల ఆధారిత 'లిటిల్ చెర్రీ ఫుడ్స్' కంపెనీ ప్రారంభించాను. చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలు ఉన్న, తాజా ఆహారం అందించాలనే లక్ష్యంతో దీన్ని నెలకొల్పాను.

సవాళ్లు ఎదురైనా...

ఒకానొక దశలో ఇక నా వృత్తిగత జీవితం ముగిసిపోయిందని అనుకున్నా. ఆ సమయంలోనే ఇన్‌స్టాలో నేను పెట్టిన పోస్ట్‌లకు క్రమంగా వీక్షకులు పెరిగారు. కొద్ది రోజుల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటింది. అది నాకు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. ఆ ఉత్సాహంతోనే కంపెనీ పెట్టాలనే నిర్ణయానికి వచ్చాను. అయితే దానికి డబ్బు ఎక్కడి నుంచి తేవాలి? అది పెద్ద సమస్యగా మారింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మావారు నాకు అండగా నిలిచారు. కొంతవరకు ఆర్థిక వనరులు సమకూర్చారు. మిగిలిన పెట్టుబడి కోసం నేను ఆన్‌లైన్‌లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. కానీ ఇంకా లోటు. దాంతో బ్యాంకు లోను తీసుకొని వ్యాపారం మొదలుపెట్టాను. సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ ప్రాంతాల్లోని నవజాత శిశువుల తల్లులకు చేరువయ్యే ప్రయత్నం చేశాను. తొలి విడత ఉత్పత్తులు మార్కెట్‌లోకి విడుదల చేసే నాటికి మావద్ద యాభై వేల పైచిలుకు తల్లులతో కూడిన అతిపెద్ద సమూహం ఒకటి ఏర్పడింది. ఆ తరువాత నా పని సులువైంది. కష్టానికి ఫలితం దక్కింది. ఏడాది తిరక్కుండానే మా బేబీ ఫుడ్స్‌కు మార్కెట్‌లో మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు మా టర్నోవర్ కోటి రూపాయలు దాటింది. నేటికీ మిల్లెట్ ఫుడ్ మీద అవగాహన కల్పిస్తున్నాను. వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాను. సంపాదన, సంతృప్తి... రెండూ దక్కుతున్నాయి. ఇదంతా అంతమంది తల్లులు నాపై ఉంచిన నమ్మకం. ఆ తల్లులందరికీ నా వందనం."

మార్పు యోధులు...

వారియర్స్ వితవుట్ ఎ కాజ్...

పేదలకు, అణగారిన వర్గాలకు ఏదైనా మేలు చేద్దామనే తపనతో నలుగురు కాలేజీ అమ్మాయిలు ఏర్పాటు చేసిన ఈ ఎన్జీవో.. ఇప్పుడు మూడువందల మందికి పైగా వాలంటీర్లతో... దేశంలోని వివిధ నగరాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్పందించే మనసుంటే... సాయం చెయ్యడానికి వయసుతో, ఆర్థిక స్థాయితో సంబంధం లేదని నిరూపిస్తోంది ఈ యువ బృందం.



2020... జన జీవనంలో కొవిడ్ మహమ్మారి రేపిన అల్లకల్లోలాన్ని చూసి చలించిపోయారు అనూష అత్రి, భవానీ సింగ్, ఖుషీ సింగ్, వంశికా మెహతా. ఆ నలుగురు అప్పుడే టీనేజీ దాటిన స్నేహితులు. ఢిల్లీలో చదువుకుంటున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్న ప్రజానీకానికి తమ వంతుగా ఏదైనా చెయ్యాలనుకున్నారు. తమ పాకెట్ మనీని పోగేసి... మాస్కులు, శానిటైజర్లు కొని... మురికివాడల ప్రజలకు పంచిపెట్టారు. ఆ తరువాత నిత్యావసరాలను కూడా అందించారు. ఈ క్రమంలో... ఆ ప్రజల అత్యవసరాలను ప్రత్యక్షంగా గమనించి, అర్థం చేసుకున్నారు. సామాజిక సంక్షేమం కోసం ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, రిజిస్టర్ చేశారు. అదే 'వారియర్స్ వితవుట్ ఎ కాజ్'. "ఒక మార్పు తేవడానికి మనం దోహద పడడం వెనుక ఎలాంటి కారణం ఉండవలసిన అవసరం లేదనేది మా ఉద్దేశం. తోటివారి కష్టాలకు స్పందించి, వారికి సాయం చేసే సున్నితత్వం సమాజంలో పెరగాలి. ఆ దిశగా చైతన్యాన్ని వ్యాప్తి చెయ్యాలని, దీర్ఘకాలంలో... పేద వర్గాలను వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చెయ్యాలని అనుకున్నాం. మురికివాడల్లో మా ప్రయత్నాన్ని ప్రారంభించాం" అని వివరించారు ఆ ఫ్రెండ్స్. కేవలం ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా... వైద్య శిబిరాల ఏర్పాటు, ఎడ్యుకేషన్ వర్క్‌షాపుల నిర్వహణ, శానిటరీ ప్యాడ్స్, ఆహారం, దుస్తులు, స్టేషనరీ, పుస్తకాల్లాంటివాటి పంపిణీతో సహా... విస్తృతమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో...

"అవసరాలు తీర్చడం, ఆసరాగా నిలబడడం, విద్యకు, ఉపాధికి సహకారం అందించడం... ఇవీ మా ప్రాధాన్యాలు. అదే సమయంలో మౌలిక సదుపాయాలను, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాం. విద్యుత్, పారిశుధ్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం కూడా దీనిలో భాగం. మొత్తంగా వారి జీవన నాణ్యతను పెంచడానికి దోహదం చేస్తున్నాం" అని వారు చెబుతున్నారు. మురికివాడల్లో పిల్లలకు పాఠాలు చెప్పడం, ఆర్థిక విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు ఢిల్లీలోని సిఆర్ఆర్ఐ మురికివాడలో కుట్లు, అల్లికలు లాంటి విషయాల్లో దాదాపు ముప్ఫై మంది మహిళలకు ఈ ఎన్జీవో శిక్షణనిచ్చి.. ఉత్పత్తులు తయారు చేయిస్తోంది. వాటిని మార్కెట్లలో, ఎగ్జిబిషన్లలో విక్రయించి... ఆ మహిళలకు శాశ్వతమైన ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంది. వీధి వర్తకులకు, చిన్న బండ్ల మీద సరుకులు అమ్ముకొనేవారికి ఎండ తీవ్రత నుంచి ఊరట కలిగించడానికి... కిందటి ఏడాది ఈ ఫ్రెండ్స్ ప్రారంభించిన 'బీట్ ది హీట్' కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా... పెద్ద గొడుగులు, టోపీలు, శీతల పానీయాలు, నీరు పంపిణీ చేస్తున్నారు. "వివిధ ప్రాంతాల్లో యాభైవేల మందికి వాటిని అందజేశాం. ఈ ఏడాది ఇప్పటికే అయిదు వేలమందికి పైగా ప్రయోజనం పొందారు. మరెంతో మందికి మా సేవలు అందించాల్సి ఉంది. దీనిలో ప్రజలను కూడా భాగస్వాముల్ని చేస్తున్నాం" అని చెబుతున్న 'వారియర్స్' ద్వారా గత మూడేళ్ళలో వివిధ సాయాలు అందుకున్నవారి సంఖ్య నాలుగు లక్షలకి పైనే.

ఈ పుట్టిన రోజు ఎంతో ప్రత్యేకం



వెండి తెరపై 'సమరసింహ'మైన బాలకృష్ణ విశ్వరూపం చూసి అభిమానులు ఏనాడో తరించి పోయారు. ఆ హోరులో బాక్సాఫీస్ వసూళ్ల పండగ చేసుకుంది. ఆ తాకిడికి రికార్డులు దాసోహం అయ్యాయి.. బాలయ్య చేతిలోని ఆయుధమే కాదు కంటి చూపు, మాట కూడా పదునే... అందుకే ఈ నట 'సింహా'నికి జనం నీరాజనాలు పట్టారు. రాజకీయాల్లోకి అడుగు పెడితే అక్కడ కూడా ఆయన్ని ఘనంగా ఆదరించారు. మూడో సారి కూడా ఆయన్ని శాసన సభ్యుడిగా గెలిపించి హ్యాట్రిక్ వీరునిగా నిలబెట్టారు. ఒక సినీ హీరో ఇలా వరుసగా మూడు సార్లు అసెంబ్లీకి ఎన్నిక కావడం చరిత్రలో ఇదే ప్రథమం. అంతకు ముందు ఎన్టీఆర్‌కు ఇటువంటి రికార్డ్ ఉన్నా ఆయన సినిమాల నుంచి రాజకీయ రంగంలోకి వెళ్లిన తర్వాత ఆ ఘనత సాధించారు. కానీ సినీ రంగంలో ఉంటూనే రాజకీయ రంగంలో కూడా రికార్డులు క్రియేట్ చేసిన ఏకైక హీరో బాలయ్యే. శాసన సభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన నేపథ్యంలో వస్తున్న పుట్టిన రోజు (జూన్ 10) కావడంతో ఈ రోజు చాలా ప్రత్యేకతను సంతరించుకుంది.

తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వంలో 'తాతమ్మ కల' (1974) చిత్రంతో ప్రారంభమైన బాలకృష్ణ చలన చిత్ర యాత్ర ఇంకా నిర్విఘ్నంగా, నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఆయనతో నటన ప్రారంభించిన హీరోలు, తర్వాత వచ్చిన వారూ మధ్య మధ్యలో గ్యాప్ తీసుకున్నా బాలయ్య మాత్రం ఆగిపోలేదు, అలసిపోలేదు. ఈ ఐదు దశాబ్దాల నట జీవితంలో భారీ విజయాలే కాదు..కొన్ని అపజయాలు కూడా ఉన్నాయి.. అపజయానికి కుంగిపోలేదు. విజయానికి దగ్గర దారులు వెదుకుతూ రాజీ పడలేదు.

భారతీయ నట వారసుల్లో నందమూరి బాలకృష్ణ ప్రత్యేకత వేరు.. తన సమకాలిక హీరోలు సాంఘిక చిత్రాలకే పరిమితం కాగా పౌరాణిక, జానపద, చారిత్రక, సైన్స్ ఫిక్షన్ చిత్రాల్లో సైతం బాలకృష్ణ నటించి తండ్రి ఎన్టీఆర్‌కు తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారు.



తెలుగు భాష పట్ల బాలకృష్ణకు ఎంతో గౌరవం. స్వచ్ఛమైన ఉచ్చారణతో, తెలుగుతనం ఉట్టిపడే పదాలతో ఆయన డైలాగులు చెప్పే తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అలాగే ఈ నందమూరి అందగాడు ముఖ కవళికల్లో, అనర్గళంగా సాగే మాటల్లో పౌరుషం శివమెత్తి నాట్యం చేస్తుంటుంది. అందుకే బాలయ్య డైలాగులు అంటే ఫ్యాన్స్ లో అంత క్రేజ్.. ఇక ఆయన కత్తి పట్టి రంగంలోకి దిగితే యాక్షన్ పంట పండినట్లే. తనకు ఉన్న ఇమేజ్‌కి భిన్నంగా నిజ జీవితంలో బాలకృష్ణ వ్యవహరిస్తుంటారు. నలుగురిలో మామూలుగా కనిపిస్తే హీరోగా తన ఇమేజ్ దెబ్బ తింటుందేమో అనే అభద్రత భావం బాలయ్యలో బొత్తిగా కనిపించదు. తన కారుని తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్లడం ఆయనకి ఒక సరదా. అలాగే అందరితో జోవియల్‌గా మాట్లాడుతుంటారు.


క్రమశిక్షణ.. ముక్కుసూటి మనస్తత్వం

బాలకృష్ణ తండ్రిలాగే క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు. అలాగే ఆయన నిర్మోహమాటి. ముక్కుసూటి మనస్తత్వం కలవారు. నాన్చుడు వ్యవహారం ఆయనకి నచ్చదు. ఏ విషయమైనా వెంటనే తేల్చేయాల్సిందే. నటన అనేది ఒక ఉద్యోగంగా భావించకుండా ఓ కళగా ఆరాధించే వ్యక్తి కావడం వల్లే ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పనిచేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు.

రామోజీ సేవలు అజరామరం



అక్షర యోధుడు రామోజీరావు మృతికి నివాళిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని రామోజీరావు సేవలు అజరామరమని కొనియాడారు. నిర్మాత కేఎస్ రామారావు, చదలవాడ శ్రీనివాసరావు, స్రవంతి రవికిషోర్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, టీఎఫ్‌పీసీ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



Printed and Published by **Koganti Venkata Seshagiri Rao**, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: **K. Srinivas**, Ph. Nos. 08461- 293307,
RNI NO: AP TEL /2004/12975 .**Managing Director : Vemuri Radha Krishna**, Founder: K.L.N.Prasad.


Happy Birthday
నందమూరి
బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
GREEN METRO MOVIES ప్రొడ్యూసర్
బొడ్డు రవిశంకర్‌రావు అధ్యక్షులు
కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ


నందమూరి వంశాంకురం..
తారకరాముని అంశాంకురం..
నటసింహం.. రాజకీయ రణసింహం..
అన్స్టాపబుల్ అన్న మాటకి అసలైన నిదర్శనం..
ఎవర్ గ్రీన్ అన్న పదానికి నిండైన ప్రతిరూపం..
నిక్కచ్చికీ నిజాయితికి నిలువెత్తు నిజరూపం..
కథానాయకుడి నుంచి మహానాయకుడై
ఎదిగిన విశ్వరూపం..
తెలుగు అక్షరానికున్నంత అందం..
తెలుగు భాషకున్నంత దర్పం..
కలబోసి వెలుగుతున్న తెలుగుతేజం..
సినిమారంగంలో ఉండి
తొలి హాట్రిక్ శాసనసభ్యులు...
నందమూరి బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
- WITH BEST WISHES -
KOMMINENI VENKATESWARA RAO
KANAKADURGA ARTS
B. SUDHAKAR NAIDU
KURNOOL
D. RAKESH CHOUDARY
TIRUPATI


ఈ చిత్రం ముగింపు ఎవ్వరికీ చెప్పవద్దు!
NVR CINEMA
PASSION STUDIOS
think
నా పేరు "మహారాజ"
నేను సెలూన్ షాపు నడుపుతున్నాను
నా "లక్ష్మి" పోయిందని పోలీస్ కేసు పెట్టాను
ఎవరా "లక్ష్మి" తెలుసుకోవాలంటే
తప్పక చూడండి!
విజయ్ సేతుపతి ప్రతిష్ఠాత్మక 50వ చిత్రం
మహారాజ
IN THEATRES JUNE 14TH
WRITTEN & DIRECTED BY NITHILAN SAMINATHAN
IN TELUGU & TAMIL
NETFLIX
ANDHRA PRADESH & TELANGANA RELEASE BY: NVR CINEMA - 79895 67742, 99669 63111


SITHARA ENTERTAINMENTS
SRIKARA STUDIOS PRESENTS
FORTUNE FOUR CINEMAS
TEAM
NBK 109
ముచ్చటగా మూడోసారి అత్యంత భారీ మెజారిటీతో
అఖండ విజయం సాధించిన
మా నందమూరి బాలకృష్ణ గారికిశుభాకాంక్షలు
SMOKING IS INJURIOUS TO HEALTH